క్లుప్తంగా

ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తెలంగాణ ఉద్యమంలో భాగంగా జరిగిన సకల జనుల సమ్మెలో బస్సులను అడ్డుకున్నారనే నెపంతో 28మంది ఉద్యోగులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని.. తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సాయిలు, ప్రధాన కార్యదర్శి బాల్‌కిషన్, తదితరులు మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. 13 సంవత్సరాల క్రితం పెట్టిన కేసులకు సంబంధించి ఇప్పుడు కోర్టులకు హాజరు కావాలని పిలవడం బాధాకరమన్నారు. ఇందులో చాలామంది పదవీ విరమణ పొందారని వారు వృద్ధాప్యంలో ఉన్నారని ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పడం బాధాకరమని పేర్కొన్నారు. కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ప్రొసీడింగ్స్ అందజేత

రాజాపూర్: ఎన్నికల ముందు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో నెరవేరుస్తున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణయ్య పేర్కొన్నారు. మంగళవారం లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ ప్రొసీడింగ్‌లను అందజేశారు. తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీఓ మశ్చందర్, ఎంపీఓ వెంకట్‌రాములు పాల్గొన్నారు.

జోరుగా సభ్యత్వాలు

దేవరకద్ర: కోయిల్‌సాగర్ గ్రామంలో మంగళవారం బీజేపీ సభ్యత్వాలు జోరుగా కొనసాగాయి. నియోజకవర్గ ఇంచార్జీ కొండ ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. మండల బీజేపీ అధ్యక్షుడు కృష్ణంరాజు, బాలగౌడ్, జగన్నాథ్‌రెడ్డి, శ్రీనివాస్, గోపాల్, రఘుచారి, వెంకటేశ్, మహేశ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు కొలువుదీరనున్న కొత్త పాలకవర్గం

జడ్చర్ల: బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలక వర్గం బుధవారం కొలువు దీరనుంది. మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్‌గా మిడ్జిల్‌కు చెందిన తంగెళ్ల జ్యోతి, వైస్ చైర్మన్‌గా మాచారం మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజేందర్ గౌడ్, తదితరులను పాలకమండలి సభ్యులుగా ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. వీరు బుధవారం మార్కెట్ యార్డు ప్రాంగణంలో కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా కార్యక్రమానికి విచ్చేస్తారని నిర్వాహకులు తెలిపారు.

బ్రెజిల్ ఫెలోషిప్‌కు ఎంపికైన జిల్లావాసి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ప్రతిష్ఠాత్మక బ్రెజిల్ ఫెలోషిప్‌కు జిల్లా కేంద్రంలోని సంతోష్ నగర్‌కు చెందిన డాక్టర్ జయపాల్ ఎంపిక య్యారు. ప్రస్తుతం ఆయన హైద్రాబాద్‌లోని సీఎం ఆర్టీసీ కెమిస్ట్రీ విభాగంలో ఫ్యాకల్టీగా విధులు నిర్వహిస్తున్నారు. వరల్డ్ ఔట్‌స్టాండింగ్ ప్రోగ్రాం మే 2025 లో బ్రెజిల్‌లో జరిగే కార్యక్రమానికి టీమ్‌లీడర్, ప్రధాన శాస్త్రవేత్తగా నాయకత్వం వహించనున్నారు. గతంలో ఆయన అర్జెంటీనా, చైనాలో ఉన్నత చదువులను అభ్యసించారు. దీంతో ఆయనకు ఈ అవకాశం వచ్చింది. ఈసందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

మానసిక రోగాన్ని గుర్తించడం కీలకం

పాలమూరు: మానసిక వ్యాధులను గుర్తించడం, ఎదుర్కోవడం చాలా కీలకమని ఎస్వీఎస్ మానసిక విభాగం హెచ్‌వోడీ డాక్టర్ అశోక్‌రెడ్డి అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలను మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆస్పత్రిలో ఎస్వీఎస్‌లో ప్రారంభించారు. ఈనెల 10వరకు ఆస్పత్రిలో కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం పీజీ విద్యార్థులతో ప్రత్యేక నాటక ప్రదర్శన నిర్వహించారు. ఎస్వీఎస్ రెసిడెంట్ డైరెక్టర్ రాంరెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

యుద్ధాలు నిలిపివేయాలి

మహమ్మదాబాద్: అమెరికా ప్రోత్సాహంతో ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. మంగళవారం గాధిర్యాల్‌లో భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. పేదదేశాలపై ఇలాంటి యుద్ధాలతో ఎంతోమంది కార్మికులు మహిళలు, చిన్న పిల్లలు మృతిచెందుతున్నారని వాపోయారు. అలాంటి ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందిరిపై ఉందన్నారు. .

హైమాస్ట్ లైట్ల ప్రారంభం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక 37వ వార్డు పరిధిలోని సద్దలగుండులో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను మంగళవారం రాత్రి మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ స్వప్న, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

పాలమూరు: జిల్లా కేంద్రంలోని క్రీస్తు జ్యోతి విద్యాలయ (2007-08 విద్యా సంవత్సరం పదో తరగతి) పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 17ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో గత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్య బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.



జడ్చర్ల వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయంలో..



జడ్చర్ల సంతోషిమాత ఆలయంలో..



దేవరకద్రలో వాసవీమాతకు రూ. 44,44,444 లతో అలంకరణ..



దేవరకద్రలో..

మహాలక్ష్మీ నమోస్తుతే..

సాక్షినెట్‌వర్క్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆరవరోజు భక్తిపూర్వకంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఎక్కువ మండలాల్లో మహాలక్ష్మీదేవిగా అలంకరించి పూజించారు. అన్నపూర్ణగా, లలితా త్రిపుర సుందరి, చండి, పార్వతి, గాయత్రి దేవిగానూ అమ్మవారు దర్శనమిచ్చారు.

- చిన్నచింతకుంటలో అమ్మవారికి రూ. 2,03,300లతో అలంకరణ చేశారు.
- దేవరకద్ర వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని రూ. 44,44,444 అలంకరించారు.



జడ్చర్ల సాయినగర్ సకలదేవతల ఆలయంలో..



మహబూబ్‌నగర్ రూరల్ మండలం చౌదర్‌పల్లి గ్రామ ఆంజనేయస్వామి ఆలయంలో కొలువుదీరిన అమ్మవారు మంగళవారం ధనలక్ష్మీదేవి రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని రూ.9,99,999 కరెన్సీ నోట్లతో అలంకరించి.. ప్రత్యేక పూజలు చేశారు.




జడ్చర్ల భాగ్యేశ్వరాలయంలో..



కురుమూర్తి గ్రామంలో..



లక్ష్మీపల్లిలో..



రామచంద్రాపురంలో..



జడ్చర్ల రేణుక ఎల్లమ్మ ఆలయంలో..



భూత్పూర్‌లో భజనలు చేస్తున్న భక్తులు



గంగాపూర్‌లో..



జిల్లా కేంద్రం 16వ వార్డులో..



రాయపల్లిలో..

బతుకమ్మ ఉత్సవాలకు కొందరే వస్తే ఎలా?

- మెప్మా సిబ్బందిపై మున్సిపల్ చైర్మన్, కమిషనర్ గరంగరం
- ఇకనైనా అధిక సంఖ్యలో మహిళలను రప్పించాలని ఆదేశం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: 'జిల్లా కేంద్రంలో అధికారికంగా బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభిస్తే కొందరు మహిళలే వస్తే ఎలా?.. కార్యక్రమం విజయవంతం చేయాల్సిన బాధ్యత మీకు లేదా?' అని మెప్మా సిబ్బందిపై మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్, కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో వారితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ మొదటిరోజు మహిళలు అతి తక్కువగా రావడమేమిటని ప్రశ్నించారు. ఇంకా మూడు రోజుల పాటు కొనసాగే ఉత్సవాలకు మహిళా సంఘాల సభ్యులను అధిక సంఖ్యలో రప్పించాలని ఆదేశించారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ కార్యక్రమం నిర్వహించినా మహిళా సంఘ సభ్యులను భాగస్వాములుగా చేసిన విషయం తెలియదా అని గరంగరం అయ్యారు. దీంతో మెప్మా సిబ్బంది చేసేదేమీ లేక ఈ మూడు రోజులు మహిళలందరూ తప్పక రావాలంటూ ఫోన్లు చేసి ప్రాధేయపడుతున్నట్టు సమాచారం.

విలీన గ్రామాల అభివృద్ధికి రూ.1.20 కోట్లు



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణ పరిధిలోని పది విలీన గ్రామాల అభివృద్ధికి రూ.1.20 కోట్లు కేటాయించామని మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్ చెప్పారు. దేవీ నవరాత్రులను పురస్కరించుకుని మంగళవారం రాత్రి 15వ వార్డు పరిధిలోని చిన్నదర్పల్లిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిధులతో సీసీరోడ్లు, డ్రెయినేజీలు తదితర పనులు చేపడతామన్నారు. పట్టణ అభివృద్ధికి అందరూ సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ నాయక్, రమేష్, సత్తయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు ప్రేమను పంచాలి

మహబూబ్‌నగర్ రూరల్: వృద్ధుల కోసం వారి పిల్లలు వీలైనంత సమయాన్ని కేటాయించాలని, వారికి ప్రేమను పంచాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి అన్నారు. బీజేపీ పార్లమెంట్ ప్రచార కార్యదర్శి సతీష్‌కుమార్ జన్మదినం సందర్భంగా మంగళవారం స్వగ్రామమైన మండల పరిధిలోని గాజులపేట గ్రామంలో వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కొండ ప్రశాంత్‌రెడ్డి, రమేష్‌కుమార్, అంజయ్య, క్రిష్ణవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏమేమి పువ్వొప్పునే బతుకమ్మ..



రెడ్‌క్రాస్ సన్నిధి ఆశ్రమంలో బతుకమ్మలతో మహిళలు

పాలమూరు: జిల్లా కేంద్రంలోని ఏనుగొండలో ఉన్న రెడ్‌క్రాస్ అనాథ సన్నిధి ఆశ్రమంలో మంగళవారం రాత్రి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ వనజతో పాటు ఆశ్రమ సిబ్బంది, స్థానిక మహిళలు కలిసి బతుకమ్మ పాటలకు నృత్యాలు నిర్వహించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, జగపతిరావు, రమణయ్య, విష్ణుజనార్దన్, బాబుల్‌రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేపురు గేరిలో..

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా కేంద్రంలోని వేపురుగేరి ఆంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపంలో ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.



వేపూర్ గేరిలో..

జడ్చర్ల వాసులకు పెద్దపీట

జడ్చర్ల టౌన్: పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గంలో జడ్చర్ల వాసులకు పెద్దపీట వేశారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్‌సమావేశంలో జరిగిన కార్యవర్గ ఎన్నికలో రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షులుగా సుజాత, సావిత్రి, రామచంద్రయ్య, పురుషోత్తం యాదవ్, తిరుపతి, తిరుపతిరెడ్డి, శివకుమార్, భాస్కర్‌లు ఎన్నికయ్యారని.. జడ్చర్ల మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపాల్, జనార్దన్‌రెడ్డి, శ్రీశైలం, అబ్దుల్ అలీం, ఇబ్రహీం, శివ శంకర్‌లు, రాష్ట్ర కార్యదర్శులుగా షరీఫ్, భాగ్యమ్మ, శశిరేఖ, వెంకటయ్య, పాండురంగచారి, రామస్వామి, శేషసేనారెడ్డిలను నియమించినట్లు తెలిపారు. చోటు దక్కిన ఉపాధ్యాయులకు మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

ప్రాణాలతో చెలగాటం వద్దు

దేవరకద్ర: మండల కేంద్రంలోని ఆర్వోబీపై మంగళవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేపట్టారు. ముఖ్యంగా ఆటోలు, బొలేరో వాహనాలు, వ్యాన్‌లను పట్టుకుని అందులో ప్రయాణిస్తున్న మహిళా కూలీలను కిందికి దించి వారికి అవగాహన కల్పించారు. ఎస్‌ఐ నాగన్న ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం చేపట్టారు. దాదాపు 15 వాహనాలలో పరిమితికి మించి ప్రయాణించడం ప్రాణాలతో చెలగాటం అని వారికి తెలిపారు. ఒక్కో ఆటోలో ఇరవై మంది ప్రయాణిస్తే ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని అడిగారు. ఇక వ్యాన్‌లలో 30 నుంచి 40 మంది ప్రయాణించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. మన జీవితాలను మనమే పణంగా పెట్టి అందులో ప్రయాణించడం అవసరమా అని నచ్చచెప్పారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ నాగన్న

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలి



మాట్లాడుతున్న కార్యదర్శి వెంకటేశ్వర్లు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యారంగాన్ని పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని.. తెలంగాణ విద్య పరిరక్షణ సమితి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహమూద్, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ కార్యాలయంలో విద్యా పరిరక్షణపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయిస్తూ బలహీన పరుస్తున్నారన్నారు. వీటిపై మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, ఉపాధ్యాయులు చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. బడుల్లో నియామకాలు చేపట్టాలని, వసతులు కల్పించాలని, నిధులు పెద్ద ఎత్తున కేటాయించినప్పుడు మాత్రమే మార్పు సాధ్యపడుతుందన్నారు. కిష్టప్ప, రాఘవాచారీ, వామన్‌కుమార్, తిమ్మప్ప, దేవదానం, గణేష్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

దసరా పండుగకు సరుకుల పంపిణీ



సరుకులు అందిస్తున్న నర్సింహాచారీ

నవాబుపేట: మండల కేంద్రంలో దసరా పండుగకు సంబంధించిన సరుకులను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహచారీ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో 12 వందల సరకుల కిట్‌లు, పిండి, ఆయిల్‌తో పాటు వివిధ రకాల వస్తువులు అందించారు. దాదాపుగా రూ. 4లక్షల విలువైన సరుకులు అందించినట్లు పేర్కొన్నారు. జేకే ట్రస్టు సుధాకర్, విశ్వనేత్ర, పుట్టి ఆంజనేయులు, నిరంజన్, రమేష్, రఘు తదితరులు ఉన్నారు.

లేబర్ వెల్ఫేర్ బోర్డును ప్రభుత్వమే నిర్వహించాలి

హన్వాడ: భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్‌బోర్డును ప్రభుత్వమే నిర్వహించాలని సీఐటీయూ నాయకులు అన్నారు. సోమవారం తహసీల్దార్ కిష్యానాయక్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. బోర్డును ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి వర్దగాలెన్న, జిల్లాగౌరవాధ్యక్షుడు కురుమూర్తి, కృష్ణయ్య, శంకర్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

నవాబుపేట: గ్రామాల్లో నీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత .. తాగునీటి సహాయకుల దేనని ఎంపీడీఓ జయరాంనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మిషన్ భగీరథ తాగునీటి సహాయకులు మొదటి విడత శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలు అందించారు. ఈఓపీఆర్‌డీ బద్రునాయక్, ఏఈ సమీయుల్లా తదితరులు పాల్గొన్నారు.

అడ్డంకులు లేకుండా నీటి సరఫరా..

గండేడ్ : గ్రామాల్లో ఎలాంటి అడ్డకులు లేకుండా నీటి సరఫర చేయాలని మిషన్ భగీరథ ఈఈ పుల్లారెడ్డి అన్నారు. గండీడ్ ఎంపీడీఓ కార్యాలయంలో మంచి నీటి సరఫరా సహాయకుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. మిషన్ భగీరథ ఏఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈఈ పుల్లారెడ్డి

కానిస్టేబుల్ నుంచి ఉపాధ్యాయుడిగా..

దేవరకద్ర: మండల కేంద్రానికి చెందిన గొర్రెల కాపరి కుటుంబం నుంచి వచ్చిన రమేశ్ అనే యువకుడు నాలుగేళ్ల క్రితం కానిస్టేబుల్‌గా ఎంపికై హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. డిగ్రీతో పాటు డీఈడీ చేసిన ఆ యువకుడు ఇటీవల జరిగిన డీఎస్సీలో 38వ ర్యాంకు సాధించి ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. గొర్రెల కాపరులుగా తన తండ్రి నట్టలి కృష్ణయ్య, తన అన్న నరేష్‌లు పడుతున్న కష్టాన్ని చూసి ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలని కష్టపడి చదువుకుని ఉద్యోగం సాధించినట్లు వివరించాడు.

